**A**

**CCE RR/PR/PF/ NSR/NSPR**
**FULL SYLLABUS**

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ,
ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD,**
**MALLESHWARAM, BENGALURU – 560 003**

ಆಗಸ್ಟ್ 2024 ರ ಪರೀಕ್ಷೆ - 3

**AUGUST 2024 EXAMINATION - 3**

# ಮಾದರಿ ಉತ್ತರಗಳು

# MODEL ANSWERS

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L** | **CODE NO. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

(ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. / ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)

**(Regular Repeater / Private Repeater / Private Fresh / NSR / NSPR)**

ದಿನಾಂಕ : **02. 08. 2024 ]** | **[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100**

**Date : 02. 08. 2024 ]** | **[ Max. Marks : 100**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| **I.** | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | **6 × 1 = 6** |
| 1. | పురాణేతిహాసాలు — ఇది ఈ సంధియగును<br>(ఎ) గుణ సంధి (బి) సవర్ణదీర్ఘ సంధి<br>(సి) యణాదేశ సంధి (డి) వృద్ధి సంధి<br>*జవాబు :* (ఎ) గుణ సంధి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 2. | కష్టనష్టాలు — ఇది ఈ సమాసమగును<br>(ఎ) కర్మధారయ సమాసం (బి) ద్విగు సమాసం<br>(సి) ద్వంద్వ సమాసం (డి) తత్పురుష సమాసం<br>***జవాబు :*** (సి) ద్వంద్వ సమాసం | |
| 3. | ఓ, ఓయి, ఓరి, ఓసి — ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు<br>(ఎ) ద్వితీయా విభక్తి (బి) చతుర్థీ విభక్తి<br>(సి) సంబోధన ప్రథమా విభక్తి (డి) తృతీయా విభక్తి<br>***జవాబు :*** (సి) సంబోధన ప్రథమా విభక్తి | |
| 4. | పుష్పము, పండు, జంతువు, పిందె — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి<br>(ఎ) పుష్పము (బి) పండు<br>(సి) పిందె (డి) జంతువు<br>***జవాబు :*** (డి) జంతువు | |
| 5. | కమల — ఇది ఈ గణమగును<br>(ఎ) 'భ' గణం (బి) 'న' గణం<br>(సి) 'స' గణం (డి) 'మ' గణం<br>***జవాబు :*** (బి) 'న' గణం | |
| 6. | స్త్రీ, ఇంతి, వనిత — వీటికి పర్యాయ పదములనిచ్చు పదము<br>(ఎ) కోమలి (బి) ధరణి<br>(సి) భూమి (డి) ఆకాశం<br>***జవాబు :*** (ఎ) కోమలి | |
| **II.** | **కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు)** | **4 × 1 = 4** |
| 7. | రాక్షసులు : రక్కసులు :: దిశ : ........................ .<br>***జవాబు :*** దిసె | |
| 8. | బ్రాతిపడి : ఆశపడి :: మమత్వం : ........................ .<br>***జవాబు :*** మమకారం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | అర్థత × అనర్థత :: సహజం × : ......................... . | |
| | ***జవాబు :*** అసహజం | |
| 10. | గ, జ, డ, ద, బ లు : సరళములు :: ఙ, ఞ, ణ, న, మ లు : .......... . | |
| | ***జవాబు :*** అనునాసికములు | |
| **III.** | **ఒక వాక్యములో జవాబులు రాయండి :** | **7 × 1 = 7** |
| 11. | బ్రహ్మపుత్రి ఎవరు ? | |
| | ***జవాబు :*** | |
| | బ్రహ్మపుత్రి పంపాదేవి. | |
| 12. | చంద్ర కేదారంలో చీకటి ఏమి చేసింది ? | |
| | ***జవాబు :*** | |
| | చంద్ర కేదారంలో చీకటి జింకలాగా తిరిగింది. | |
| 13. | మొట్టమొదటి భారతీయ విమానచోదకుడెవరు ? | |
| | ***జవాబు :*** | |
| | మొట్టమొదటి భారతీయ విమానచోదకుడు జె.ఆర్.డి. టాటా. | |
| 14. | వాణిజ్యవేత్త ఎలాంటివాడు ? | |
| | ***జవాబు :*** | |
| | వాణిజ్యవేత్త ఆదాయాన్ని పెంచేవాడుగాను, సొంత ఉద్యోగం చేసుకొనేవాడు. | |
| 15. | ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది ? | |
| | ***జవాబు :*** | |
| | యువత మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది. | |
| 16. | వికటించిన మానవ నాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు ఎవరు ? | |
| | ***జవాబు :*** | |
| | వికటించిన మానవనాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు వృద్ధులైన తల్లిదండ్రులు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 17. | పాండు కుమారులు ఎవరింట పెరిగారు?<br>***జవాబు :***<br>పాండు కుమారులు వారి పెదనాన్న ధృతరాష్ట్రుని ఇంట పెరిగారు. | |
| **IV.** | **మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** | **10 × 2 = 20** |
| 18. | 'పంపాసరోవరం' అనే పేరు ఎలా వచ్చింది ?<br>***జవాబు :***<br>బ్రహ్మదేవుని పుత్రిక అయిన పంపాదేవి ప్రతిదినం ఈ కొలనులో స్నానం చేసి, తపస్సు చేయడంవల్ల ఆ కొలనుకి పంపాసరోవరం అనే పేరు వచ్చింది. | |
| 19. | చీకట్లు లోకానికి ఏ విధంగా అందాన్ని గూర్చాయి ?<br>***జవాబు :***<br>చంద్రముఖి ముఖం మీద కస్తూరి బొట్టు పెట్టాయి. నల్లని వంకరల ముంగురులు కలిగిన స్త్రీ కనుబొమ్మలనే విల్లుకు బాణాన్ని తొడిగాయి. కలువకంటి కనుకెప్పల మీద వాలాయి. లేడి కన్నుల వంటి కన్నులు కలిగిన స్త్రీ బంగారు చెక్కిలి మీద అగరు చుక్కను పెట్టాయి. వెండి కొండమీద మబ్బులాగా కనిపించాయి. చంద్రుడనే పొలంలో జింకలాగా తిరిగాయి. ఆదిశేషుని మీద విష్ణువు లాగా పడుకున్నాయి. | |
| 20. | వజ్రనాభుడు ఎవరి వల్ల వరాలు పొందాడు ? అతనికి ఏ నగరం సమర్పించబడింది ?<br>***జవాబు :***<br>వజ్రనాభుడు బ్రహ్మవల్ల వరాలు పొందాడు అతనికి వజ్రపురి నగరం సమర్పించబడింది. | |
| 21. | కణ్వుడు ఎలాంటి తపస్వి ? అతడు ఏ పాశాన్ని తెంచుకోలేక పోయాడు ?<br>***జవాబు :***<br>ముని శ్రేష్ఠులలోనే ఇంద్రియాలను జయించినవాడు – కణ్వుడు అతడు శకుంతలపై వున్న ప్రేమపాశాన్ని తెంచుకో లేక పోయాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 22. | మొదటి భారతీయ రోదసీ యాత్రికుడెవరు ? అతడు ఏ దేశం తరుపున రోదసీ యాత్ర చేశాడు ?<br>**జవాబు :**<br>మొదటి భారతీయ రోదసీ యాత్రికుడు రాకేష్‌శర్మ. ఇతడు 1984 లో మొదటిసారిగా సోవియట్ రష్యాదేశపు తరపున రోదసీయాత్ర చేశాడు. | |
| 23. | 'ఆదాయ సేకరణ' అనగా ఏమిటి ?<br>**జవాబు :**<br>ఈ దశలో వ్యక్తులు తను పరిధిలోని ఆదాయాన్ని ఉత్పత్తి చేసుకొంటారు. ఇందుకోసం కొంత సమయాన్ని వెచ్చించడమో. లేదా తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేయటమో జరుగుతుంది. ఉదా. : ఒక వ్యక్తి తన మిగులుబాటు సొమ్ము బ్యాంక్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి అయిన లేదా చీట్‌ఫండ్‌లో వేసి అయిన కొంత వడ్డీని పొందగలుగుతాడు. | |
| 24. | దేని వలన కళాధర్మం నశిస్తుంది ?<br>**జవాబు :**<br>హేతువాదానికి ఆలంబనగా సాహిత్యం నడవాలంటారు. యువకులు హేతువాదం పేరిట భౌతిక సత్యాన్ని మాత్రమే ఆవిష్కరించటంతో, కళాధర్మం నశిస్తోంది. | |
| 25. | సామెత అనే మాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువ బడుతున్నది ?<br>**జవాబు :**<br>సంస్కృతంలో సూక్తి అని, సుభాషితమని, తమిళంలో 'పళమొళి' అని, కన్నడంలో 'గాదె' లేక నాణ్ణుడి అని అంటారు. ఆంగ్లంలో 'ప్రొవెర్బ్' అంటారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| 26. | 'పెద్దలమాట చద్దిమూట' అని ఎందుకంటారు ? | | |
| | ***జవాబు :*** | | |
| | వృద్ధులైన తల్లిదండ్రులకు ఎంతో జీవితానుభవం ఉంటుంది. ఏ కష్టానికి ఎలా స్పందించాలి ? ఏ సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలి ? ఏ పాటకు ఏ తాళం వేయాలి ? అనే సమస్త విషయాలు వారికి అనుభవైక వేద్యాలు. వారి సలహాలు, ఆదేశాలు ఎంతో విలువైనవి. అందుకే 'పెద్దల మాట చద్దిమూట' అంటారు. | | |
| 27. | ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు ? | | |
| | ***జవాబు :*** | | |
| | నిరుపహతి స్థలము, ఆత్మకింపగు భోజనము, ఊయలమంచము, ఊహతెలియంగల లేఖక పాఠకోత్తములు ఉండినగదా కృతి రచన అని పెద్దన చెబుతాడు. | | |
| **V.** | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | | **2 × 3 = 6** |
| | | కవి, కాలం | 1 మార్కు |
| | | బిరుదం | 1 మార్కు |
| | | రచనలు | 1 మార్కు |
| | | మొత్తం | 3 మార్కులు |
| 28. | ఎఱ్ఱాప్రెగ్గడ | | |
| | ***జవాబు :*** | | |
| | *కాలము :* | 14 వ శతాబ్దమువాడు | |
| | *రచనలు :* | రామాయణం, నృసింహపురాణం, హరివంశం మొదలైనవి. | |
| | *బిరుదులు :* | శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు | |
| | *విశేషాంశాలు :* | అద్దంకి రాజధానిగా రెడ్డి రాజ్యాన్ని పరిపాలించిన ప్రోలయవేమారెడ్డి ఆస్థానంలోని వాడు. | |

<table>
<tr><th>ప్రశ్నల సంఖ్య</th><th>ప్రశ్నానుసార మౌల్యమాపనం</th><th>అంకములు</th></tr>
<tr><td>29.</td><td>పి.పి. చలపతి రావు<br>**జవాబు :**<br>కాలము : ఆధునిక కాలము<br>స్థలం : హైదరబాదు<br>రచనలు : నిశిత పరిశీలనం, సులభశైలి జాతీయమైన పలుకుగుబడి.<br>విశేషాలు : హైదరాబాదు బద్రుకా వాణిజ్య సాయం కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేసి నివృత్తి చెందారు.</td><td></td></tr>
<tr><td>**VI.**</td><td>**పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము :**</td><td>**1 × 3 = 3**</td></tr>
<tr><td>30.</td><td>"బలిమి దదీయలప్పుడు సభాముని ముఖ్యులరెట్ట పట్టి మా"<br>**జవాబు :**<br>
<table>
<tr><td>న</td><td>జ</td><td>భ</td><td>జ</td><td>జ</td><td>జ</td><td>ర</td></tr>
<tr><td>I I I</td><td>I U I</td><td>U I I</td><td>I U I</td><td>I U I</td><td>I U I</td><td>U I U</td></tr>
<tr><td>బలిమి</td><td>దదీయు</td><td>లప్పుడు</td><td>సభాము</td><td>నిముఖ్యు</td><td>లరెట్ట</td><td>పట్టిమా</td></tr>
</table>
*లక్షణములు :*<br>1) పై పాదమునందు వరుసగా న, జ, భ, జ, జ, జ, ర అను గణములున్నవి.<br>2) ప్రతి పాదమునకు 21 అక్షరములు గలవు.<br>3) 1-11 వ అక్షరములకు యతి మైత్రి కలదు.<br>4) ప్రాస నియమము కలదు.<br>5) ఇది వృత్త పద్యము.<br>6) పై పాదము చంపకమాల వృత్తపద్యమునకు చెందినది.</td><td></td></tr>
<tr><td>**VII.**</td><td>**కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :**</td><td>**1 × 3 = 3**</td></tr>
<tr><td>31.</td><td>నల్ల కల్వల వోలె ఉల్లసిల్లెడు నిరుల్<br>కాసారములలోన గ్రాలుగాత<br>**జవాబు :**</td><td></td></tr>
</table>

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | 1) ఉపమేయం : నల్ల కల్వలు<br>2) ఉపమానం : ఉల్లసిల్లెడు నిరుల్<br>3) ఉపమావాచకం : వోలె<br>4) సమానధర్మం : కాసారములలోన గ్రాలుగాత<br>ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించి చెప్పుటవలన ఉపమాలంకారమగును. | |
| **VIII.** | **ఏదేని ఒక సామెతను వివరించడం :** | **1 × 3 = 3** |
| 32. | సాధనమున పనులు సమకూరు ధరలోన.<br>***లేదా***<br>కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.<br>***జవాబు :*** | |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| **IX.** | **సందర్భములను వివరించండి :** | **6 × 3 = 18** |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.<br>***జవాబు :***<br>*పరిచయం :* పై వాక్యాన్ని గోన బుద్ధారెడ్డి రంచించిన 'త్రిజటా స్వప్నం' పాఠంలోనిది.<br>*సందర్భం :* త్రిజట రాక్షస స్త్రీలతో పలుకుతున్న సందర్భంలోనిది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | వివరణ : శ్రీరామచంద్రుడు సీతాదేవిని ఏనుగుపై నెక్కించుకొని పోవటాన్ని చూశాను. బ్రహ్మాది దేవతలు కొల్వగా శ్రీరాముడు పట్టాభిశక్తుడైనట్లు చూశాను అని పలుకుటయే దీని భావం. | |
| 34. | చులకన మఱి తల్లిలేని సుతుడు కుమారా! | |
| | **జవాబు :** | |
| | పరిచయం : ఈ వాక్యము అనంతామాత్యుడు రచించిన 'వాత్సల్యం' పాఠంలోనిది. | |
| | సందర్భం : ఆవు దూడతో పలికిన సందర్భం. | |
| | వివరణ : తామర తూడులోని దారం, గడ్డిపోచదూది, భూమిపై ఎగసిన ధూళి ఎంతో తేలిక, అలాగే తల్లిలేని బిడ్డడన్న అంతే తేలిక అని ఆవు దూడతో పలుకుటయే దీని భావం. | |
| 35. | 'మాయయ్య సుడి' యని యప్పగించు. | |
| | **జవాబు :** | |
| | పరిచయం : పై వాక్యాన్ని పిల్లల మఱ్ఱి పినవీరభద్రుడు రచించిన మమకారం పాఠంలోనిది. | |
| | సందర్భం : శకుంతల మునులతో పలికిన సందర్భం. | |
| | వివరణ : శకుంతల అత్తవారింటికి వెళ్ళేటప్పుడు తనను పెంచిన తండ్రిపై మమకారాన్ని తెంచుకోలేక మళ్ళీ మళ్ళీ వెనక్కి పరుగెత్తుకొని వెళ్ళి తండ్రి కడుపులో తలపెట్టుకొని కౌగిలించుకొని అక్కడ మునులతో తన తండ్రిని జాగ్రత్తగా చూచుకోమని పలుకుటయే దీని భావం. | |
| 36. | తెలుగు సీమలోని రైతు జీవితము విశిష్టమైనది. | |
| | **జవాబు :** | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | పరిచయం : పై వాక్యాన్ని శ్రీ దేవుల పల్లి రామానుజరావు రచించిన 'మన తెలుగు రైతు' పాఠంలోనిది.<br>సందర్భం : రైతు గొప్పతనం గురించి పాఠకులకు తెలుపు సందర్భంలోనిది.<br>వివరణ : రైతు 365 రోజులు గడియారంలా రాత్రి పగలు కష్టపడి పని చేస్తాడు. ఈయన జీవితం క్రమశిక్షణతో కూడి వుంది అని తెలుపుటయే దీని భావం. | |
| 37. | కాయలతోపాటు కౌరవులును జలజల రాలి పడినారు.<br>*జవాబు :*<br>పరిచయం : పై వాక్యమును శ్రీ దీపాలపిచ్చయ్య శాస్త్రి రాసిన 'కలహ కారణం' పాఠంలోనిది.<br>సందర్భం : భీముడు కౌరవులను ఆట పట్టించిన సందర్భంలోనిది.<br>వివరణ : ఒకనాడు కౌరవులు పండ్లు కోయుటకు చెట్టెక్కి ఉండగా చూచిన భీముడు ఆ చెట్టును గట్టిగా తన్నినాడు. ఆ తన్నుతో కాయలుతోపాటు కౌరవులు రాలి పడినారు అని పలుకుటయే దీని భావం. | |
| 38. | ఏ పుట్టలో ఏ పాముున్నదో ఎరుగుట దుర్లభం కదా!<br>**జవాబు :**<br>పరిచయం : పై వాక్యాన్ని డా. అంతటి నరసింహం రచించిన 'భువనవిజయం' పాఠంలోనిది.<br>సందర్భం : అప్పాజీ రాయలుతో పలుకుతున్న సందర్భంలోనిది.<br>వివరణ : రాయలు నాగమ నాయుడు గురించి అడిగినప్పుడు, ఎవరి మనసులో ఏమున్నలో తెలుసుకోవటం కష్టం అని అప్పాజీ ఈ పై వాక్యమును రాయలతో పలుకుటయే దీని భావం. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| X. | **పద్య సారాంశమును రాయడం :** | **1 × 4 = 4** |
| 39. | అలివేణి బంతిపువ్వులు తాల్చిజగము<br>ప్రభల తీర్థపు సేవ బయనమై పోవ<br>చెరుకు గానుగడాసి చెమటోడ్చి తీసి<br>కర్షకు డందిచ్చుకడు తీపి రసము.<br>*జవాబు :*<br>నల్లని వెంట్రుకలలో బంతిపూలు అలంకరించుకొని జగమంతా కూడా ప్రభల తీర్థపు తిరునాళ్ళకు పోవ, అక్కడ వారికి రైతు శ్రమించే చెరుకు గానుగనుండి తియ్యటి రసం తీసి ఇస్తాడు. | |
| XI. | క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : | **1 × 4 = 4** |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 40. | ఆపదలందు ధైర్యగుణ ..........................................<br>..............................................................................<br>..............................................................................<br>.................................... సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.<br>***లేదా***<br>ఆకాశంబును భూమియున్ ....................................<br>..............................................................................<br>..............................................................................<br>................................................ భక్తచింతామణీ! | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| | ***జవాబు :***<br>ఆపదలందు ధైర్యగుణ మంచిత సంపదలందుఁ దాల్మియున్<br>భూపసభాంతరాళమునఁబుష్క లవాక్చతురత్వ, మాజి బా<br>హాపటు శక్తియున్, యశమునం దనురక్తియు విద్యయందు వాం<br>ఛా పరివృద్ధియున్, ప్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.<br>***లేదా***<br>ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్<br>నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్<br>నీకుజ్జ్వల్ చదువంగ వ్రాసితివి తండ్రీ! భావ గర్భంబుగా<br>నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్తచింతామణీ! | | |
| **XII.** | ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం : | | **2 × 4 = 8** |
| | | విషయానికి | 3 మార్కులు |
| | | భాషాశైలికి | 1 మార్కు |
| | | మొత్తం | 4 మార్కులు |
| 41. | కుంతీదేవి మాతృహృదయాన్ని వర్ణించండి.<br>***లేదా***<br>కర్ణుని మాతృభక్తిని వివరించండి.<br>***జవాబు :***<br>కర్ణుడు సహజమైన కవచ కుండలాల చేత ప్రకాశిస్తున్న అందమైన శరీరంతో, హస్తినాపుర వీధులలో తిరిగేటప్పుడు చూస్తూ కూడా, తన ముఖాన్ని చూపలేక, నీతల్లి నేటికిక్కడ నిల్చొనియున్నది. కన్న మమకారాన్ని లెక్కచేయకుండా, నిన్ను ఆ గంగా నదిలో కలిపిన ఈ నీచమైన ముఖాన్ని ఎప్పటికీ చూడవద్దని కన్నీటితో బాధపడుతూ చెప్పింది. "ఆగుము అని మేఘ గర్జనలాంటి స్వరం (అరుపు) వినబడగానే, సంతోష సాగరంలో ముని మైమరిచి పోయానని" ఎంతో ఉద్వేగంతో కర్ణుడు నీటిలో | | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | నుండి బయటికి వచ్చి తల్లి పాదాలకు ప్రణమిల్లాడు. ఆమె కన్నీటి ధారలు కాలువలై స్రవిస్తుండగా అతన్ని కౌగిలించు కొన్నది. తన జన్మలో ఒకే ఒకసారి లభించిన ఆ తల్లి హృదయ స్వర్శలో ఒళ్ళంతా పులకరించి పోగా ఒక రారాజును. తప్పు అన్నింటినీ మరచి పోయాడు. ఆతల్లి, ఆ తనయుండు ఆ రీతిగా కలుపుకొన్న ఆక్షణంలో కాలు పురుషుని తనువంతా పులకించి పోయించి ఇంతలో సాయాంకాలమైంది. | |
| | ***లేదా*** | |
| | కన్నతల్లి స్పర్శలో కర్ణుని హృదయం ఒక కొండవాగు వలె ప్రవహించగా, పొంగిపోయి ఆనందమనే సమాధిలో ప్రశాంతమైన మనస్సుతో ఆ మధురక్షణంలో శాశ్వతమైన అపారమైన ఆనందాన్ని అనుభవించాడు. ఇంతలో తల్లి కన్నీటి ధారలు తన తలపై పడి నప్పుడు తేరుకొని ముఖాన్ని పైకెత్తగా తల్లిపై ఉన్న ముసుగు జారింది. తల్లిని గురించి నీవు మహాపరాక్రవంతులైన కుమారులను కన్న క్షత్రియ మాతవు. పాండురాజు భార్యవి ఇదంతా చూస్తుంటే ఇంద్రజాలంగా కనబడుతోంది అర్జునుని కన్న తల్లివి. మీరే నా పూజ్యనీయు రాలైన నా తల్లిగారు. మీ పాదాలకు నమస్కారాలు. ఒక కమ్మని కలలాగ నిన్ను చూశాయి. సంజ చీకట్లు కమ్మిన సెలమేటి గాలిలో నా మనస్స ఎంతో శాంతి పొందింది. రక్తాన్ని పంచియిచ్చిన కన్నతల్లి ఋణాన్ని ఎవరు తీర్చు కోగలరు? అయినా! ఓ తల్లీ! నీ కునా వలన కావలసినది ఏదైన వున్నచో తెలుపుము. దానిని నెరవేర్చి తరించెదను. అది విన్న కుంతీ యుద్ధం చేయవద్దు అని అడిగెను. దానితో కర్ణుని అంతరంగంలోని కలవర పాటునుపైకి కనపడనీయకుండా "ఓ! తీల్లీ!" ఈనాడు మనమిరువురం ఇకే మొదటి సారిగా ఇదే చివరి సారిగా కలిశాం అని చెప్పాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 42. | కంబారగారి బాల్యం, విద్యాభ్యాసం గురించి రాయండి.<br>***లేదా***<br>కంబారగారు చిత్రపరిశ్రమలో చేసిన కృషిని గురించి రాయండి.<br>***జవాబు :***<br>కంబారగారు బెళగావిలోని ఒక గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబంలో మూడవ సంతానంగా జన్మించారు. చిన్నతనంలో తల్లినోటవిన్న జానపదగీతాలు, ఊళ్ళో ప్రదర్శించే బయలాటలు, సంగ్యాబాళ్యడప్పులాట, లావణీ గీతాల ఆలాపన తన మనస్సులో చెరగని ముద్రవేశాయి. ఇలాంటి స్వచ్ఛమైన, సమృద్ధమైన గ్రామీణ వాతావరణం కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది.<br>చదువుకోవాలని కంబార తహతహ. అతని ఆకాంక్షకు నిరుపేదరికం ఆటంకమైంది. ఆ సమయంలో ఆదుకున్నవాడు దానప్ప అనే ఆప్తమిత్రుడు. కాని అతని అకాలమరణంతో కంబార పరిస్థితి అయోమయమయింది. ఆ సమయంలో బాలప్పమాస్టారు కంబారగారికి దారిదీపమయ్యాడు. బెళగావిలోని నాగనూరు మఠంలో చేర్చి మహోపకారంచేశాడు. అక్కడ కంబార కృష్ణమూర్తి మాస్టారి అభిమానాన్ని చూరగొన్నాడు. అప్పటినుండి కంబారగారి జీవితంలో పురోగమనమేగాని తిరోగమనం అన్నమాటకు చోటేలేదు.<br>***లేదా***<br>చంద్రశేఖర కంబారగారు సాహితీరంగంలోనేకాక చలనచిత్ర పరిశ్రమలో కూడా విశేషకృషి సలిపారు. ఆయన నాటకాల ఆధారంగా తీసిన చలనచిత్రాలకు తానే స్వయంగా దర్శకత్వం వహించారు. 'కరిమాయి', సంగీత, కాడుకుదురె మొదలయినవి ఆయన దర్శకత్వం వహించిన ప్రధానమైన చిత్రాలు. తమచిత్రాలన్నింటికి తామే స్వయంగా సంగీతాన్ని సమకూర్చారు. 'కాడుకుదురె' చిత్రానికి కంబార రచించిన శీర్షికగీతం నేషనల్ ఫిల్మ్ అవార్డును పొందింది. వెండితెరకేకాక బుల్లి తెరకు చిత్రంగా సమకూర్చారు. అంతేగాక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు అనేక రూపాకాలను రూపొందించారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| **XIII.** | అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం : (ప్రతి జవాబుకు **2** మార్కులు) | **1 × 4 = 4**<br>**( 2 × 2 = 4 )** |
| 43. | ఒక సంవత్సరం వర్షాలు కురవక, వేసవి కాలం వచ్చేసరికి బావులు, చెరువులు, కాలువలు బాగా ఎండి పోయాయి. సుద్ధి-బుద్ధి అనే రెండు కప్పలు నీటి కోసం వెతుకుతూ బయలు దేరాయి. చాలా దూరం ప్రయాణించిన తర్వాత వాటికి ఒక వ్యవసాయపు బావి కనిపించింది. గబగబా బావి దగ్గరికి వెళ్ళి తొంగి చూసి, చాలా లోతులో నీళ్ళున్నాయి, పద లోపలికి దూకేద్దాం! అంది సుద్ధి. బుద్ధి అనే కప్ప ఆలోచనల్లో పడింది ఏమిటి మిత్రమా! ఇంత పిచ్చిగా ఆలోచిస్తున్నావు. కోపంగా అంది సుద్ధి.<br>నువ్వు చెప్పు మిత్రమా! బావిలో ఇప్పుడు. నీళ్ళున్నాయి. లోపలికి దుకేస్తాం కానీ ఈ నీళ్ళు ఎన్ని రోజులుంటాయనే నమ్మకం, నీకేమైన ఉందా ? ఎండలు ఇలాగా కాస్తే వర్షాలు అసలు కురవక పోతే... వచ్చే ఎడాదికి ఈ బావి ఎండిపోతుంది. అప్పుడు మనపరిస్థితి ఏమిటి ? ఆలోచించాలా ? అంది బుద్ధి. 'దాని కింత ఆలోచన ఏముంది. మళ్ళీ నీటి కోసం అలాగే వెదుకుదాం' అంది సుద్ధి. కాని నీళ్ళు ఎండి పోయిన తరువాత ఇంత లోతులో ఉన్న బావిలో నుండి మనం ఏ విధంగా పైకి రాగలం చెప్పు మిత్రమా ? అని నవ్వుతూ ప్రశ్నించింది – బుద్ధి. అప్పుడు అర్థమైంది సుద్ధికి. "మిత్రమా! నీ దూరపు ఆలోచనకు ధన్యవాదాలు, నీలాంటి మంచి మిత్రుడు దొరకుట నా అదృష్టం" అంది సుద్ధి.<br>*ప్రశ్నలు :*<br>అ) సుద్ధి-బుద్ధి (కప్పలు) దేనికోసం వెతికాయి ? ఎందుకు ?<br>ఆ) 'బుద్ధి అనే కప్ప దూరపు ఆలోచనకు ధన్యవాదాలు' ? ఎందుకు ?<br>***జవాబు :***<br>అ) ఒక సంవత్సరం వర్షాలు కురవక, వేసవి కాలం వచ్చేసరికి బావులు, చెరువులు, కాలువలు బాగా ఎండి పోయాలు. సుద్ధి-బుద్ధి అనే రెండు కప్పలు నీటి కోసం వెతుకుతూ బయలు దేరాయి. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| | ఆ) సుద్ధితో బుద్ధి చెప్పింది. ఎందుకంటే నీళ్ళు ఎండి పోయిన తరువాత ఇంత లోతులో ఉన్న బావిలో నుండి మనం ఏ విధంగా పైకి రాగలం చెప్పు మిత్రమా ? అని నవ్వుతూ ప్రశ్నించింది – బుద్ధి. అప్పుడు అర్థమైంది | | |
| **XIV.** | ***ఒకదానికి లేఖ రాయడం :*** | | **1 × 5 = 5** |
| 44. | మీ ఊరిలో త్రాగునీటి సౌకర్యం కల్పించమని మున్సిపల్ శాఖాధికారికి ఒక లేఖ వ్రాయుము.<br>***లేదా***<br>మీ పాఠశాలలో జరిపిన గణతంత్ర దినోత్సవం గురించి వివరిస్తూ నీ మిత్రునికి లేఖ వ్రాయుము.<br>***జవాబు :*** | | |
| | | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | | విషయానికి | 2 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | చిరునామ | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |
| **XV.** | ***ఒక వ్యాసమును రాయడం :*** | | **1 × 5 = 5** |
| 45. | కుటీర పరిశ్రమలు<br>***లేదా***<br>విద్యార్థులు – సంఘ సేవ<br>***జవాబు :*** | | |
| | | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | | విషయానికి | 3 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |